# Telephone conversation between Prime Minister Shri Narendra Modi and Crown Prince of Abu Dhabi H.H. Sheikh Mohamed bin Zayed Al Nahyan

September 03, 2021

## ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, అబూదభీ రాజు షేక్ మహమ్మద్ బిన్ జయేద్ అల్ నహ్యాన్ మధ్య టెలిఫోన్ సంభాషణ

**సెప్టెంబర్ 03, 2021**

అబూదభీ రాజు షేక్ మహమ్మద్ బిన్ జయేద్ అల్ నహ్యాన్ తో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం టెలిఫోన్‌లో సంభాషించారు. భారత్-యుఏఇ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం కింద వివిధ  వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారం నిరంతర  పురోగతి తీరును ఉభయ నాయకులు సమీక్షించారు.  కోవిడ్-19 మహమ్మారి కాలంలో భారత సంతతి ప్రజలకు యుఏఇ అందించిన మద్దతును ప్రధానమంత్రి ప్రశంసించారు. 2021 అక్టోబర్ 1వ తేదీ నుంచి దుబాయ్ లో ఎక్స్ పో-2020 జరుగనున్న సందర్భంగా శుభాభినందనలు అందచేశారు.

ఉభయ దేశాలకు ఉమ్మడిగా ఆందోళన కలిగించే పలు అంశాలపై ఉభయులు చర్చించారు. ప్రపంచంలో ఉగ్రవాదం, తీవ్రవాదానికి తావు లేదని వారు అంగీకరించారు. అలాంటి శక్తులకు వ్యతిరేకంగా అంతర్జాతీయ సమాజం దృఢంగా నిలవాల్సిన అవసరాన్ని వారు నొక్కి వక్కాణించారు.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 03, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.